తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

# జనంసాక్షి

www.janamsakshi.org

కరీంనగర్ - నిజామాబాద్

రాజన్న సిరిసిల్ల | కామారెడ్డి | పెద్దపల్లి | జగిత్యాల

ఆదివారం 15 మార్చి 2026

పేజీలు : 8

## 8వ వార్డు అశోక్ నగర్ లో భూలక్ష్మి, మహాలక్ష్మి బొడ్రాయి దేవతల ప్రతిష్టాపన

### ○ హాజరైన శాసనసభ్యులు చింతకుంట విజయ రమణారావు



**సుల్తానాబాద్,మార్చి 14(జనంసాక్షి) :**
మున్సిపల్ పరిధిలోని ఎనిమిదవ వార్డులో భూలక్ష్మి, మహాలక్ష్మి, బొడ్రాయి కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించగా, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు ముఖ్యఅతిథిగా హాజరై అమ్మవారికి మొక్కలు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయ రమణారావు మాట్లాడుతూ అమ్మవారి దయవల్ల ప్రజలందరూ సుభిక్షంగా సుఖ సంతోషాలతో ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ - మినుపాల ప్రకాష్ రావు,మున్సిపల్ చైర్మన్ బిరుదు రాధాకృష్ణ,వైస్ చైర్ పర్సన్ అంతటి పుష్పలత అన్నయ్య గౌడ్, కౌన్సిలర్లు ఈర్ల స్వరూప శేఖర్, తొర్రి కొండ ప్రభాకర్, బాకం సాయికిరణ్, ఉట్ల వర ప్రదీప్, గరిగే శోభారాణి శ్రీనివాస్, వేగోళం పద్మ అబ్బయ్య గౌడ్, సిద్ధ తిరుపతి, గాదాసు మంజుల రవీందర్, గాజుల రాజమల్లు, మాజీ,సింగిల్ విండో చైర్మన్ - శ్రీగిరిశ్రీనివాస్,8వ వార్డు కౌన్సిలర్ - చింతల రాజు, కౌన్సిలర్లు, అధికారులు,గంగపుత్ర సభ్యులు,కార్యకర్తలు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని దేవతల ఆశీర్వాదాలు తీసుకున్నారు.



## పదో తరగతి పరీక్ష కేంద్రాల్లో తనిఖీ

### కలెక్టర్ గరిమ అగ్రవాల్

**రాజన్న సిరిసిల్ల బ్యూరో, మార్చి 14 (జనంసాక్షి);**
రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన పలు పదో తరగతి పరీక్ష కేంద్రాల్లో కలెక్టర్ గరిమ అగ్రవాల్ శనివారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సిరిసిల్ల పట్టణంలోని కుసుమరామయ్య ఉన్నత పాఠశాల, నెహ్రూ నగర్ లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పదో తరగతి పరీక్ష కేంద్రాల్లో కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయా కేంద్రాల్లో విద్యార్థులు పరీక్షలు రాస్తుండగా పరిశీలించారు. ఆయా కేంద్రాల్లో కల్పించిన సౌకర్యాలను పరిశీలించి.. అధికారులకు పలు సూచనలు చేశారు.

## సమాజ సేవలో విఎన్ఆర్ ఫౌండేషన్

### పదవ తరగతి విద్యార్థులకు మజ్జిగ పంపిణీ




**సుల్తానాబాద్,మార్చి 14(జనంసాక్షి)**
సామాజిక సేవలో విఎన్ఆర్ ఫౌండేషన్ అనేక కార్యక్రమాలను చేపడుతుందని ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత వి.నరేందర్ రెడ్డి అన్నారు. పదో తరగతి పరీక్షల సందర్భంగా విద్యార్థుల సౌకర్యార్థమై పరీక్ష కేంద్రాల వద్ద విఎన్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శనివారం మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆధినేత నరేందర్ రెడ్డి మాట్లాడుతూ విద్యారంగంలో అనేక అద్భుతాలు సృష్టిస్తున్నామని అంతేకాకుండా సామాజిక సేవతో పాటు పేదవారికి విఎన్ఆర్ ఫౌండేషన్ ఎల్లప్పుడు అండగా ఉంటుందన్నారు ఎండ తీవ్రతలు అధికంగా ఉండడంతో విద్యార్థులను ఎండ దెబ్బకు గురి కాకుండా ఉండేందుకు మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టామన్నారు కార్యక్రమంలో విఎన్ఆర్ ఫౌండేషన్ ప్రతినిధులు గోపతి సత్యం, బి. రవీందర్, వేముల కిరణ్,రామకృష్ణ, ఇక్బాల్ తదితరులున్నారు.

## విద్యార్థిని విద్యార్థులు క్రమశిక్షణతో విద్య నభ్యసించాలి!!

### మున్సిపల్ చైర్పర్సన్ రాధాకృష్ణ మార్కెట్ చైర్మన్ ప్రకాశరావు!!



**సుల్తానాబాద్,మార్చి 14(జనంసాక్షి) :**
విద్యార్థిని విద్యార్థులు క్రమశిక్షణతో విద్యను అభ్యసించి తల్లిదండ్రులకు చదువు నేర్పిన గురువులకు పేరు తీసుకురావాలని మున్సిపల్ చైర్పర్సన్ రాధాకృష్ణ మార్కెట్ చైర్మన్ ప్రకాష్ రావు అన్నారు. మున్సిపల్ గాంధీనగర్లో గల న్యూ అర్జున్ పాఠశాలలో జరిగిన వార్షికోత్సవానికి ముఖ్య అతిథులుగా హాజరై ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసిన అనంతరం జరిగిన సమావేశంలో మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు రేపటి భావి భారత పౌరులుగా రాణించాలంటే క్రమశిక్షణతో ఉన్నత విద్యాభ్యాసం చేసి అనుకున్న లక్ష్యాలను అధిగమించాలన్నారు. ఐఏఎస్ ఐపీఎస్ లక్ష్యంగా విద్యను అభ్యసించాలని అప్పుడే సార్థకత ఏర్పడుతుందన్నారు. ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని అలరించాయి. ఈ కార్యక్రమంలో న్యూ హరిజన్ స్కూల్ ఇన్చార్జి స్వప్న, సంతోష్ రావుతోపాటు తదితరులు పాల్గొన్నారు.

## బండి సంజయ్ మహా పాదయాత్రకు తరలిన బీజేపీ శ్రేణులు



**సుల్తానాబాద్,మార్చి 14(జనంసాక్షి) :**
కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కరీంనగర్ నుండి కొండగట్టు వరకు తలపెట్టిన మహాపాద యాత్రకు సుల్తానాబాద్ మండలం నుండి బిజెపి పార్టీ నాయకులు కార్యకర్తలు పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున తరలివెల్లి పాదయాత్రలో పాల్గొన్నారు. బిజెపి జిల్లా అధ్యక్షులు కర్రె సంజీవరెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి అశోక్ రావు సీనియర్ బిజెపి నాయకులు నల్ల మనోహర్ రెడ్డి మున్సిపల్ బిజెపి అధ్యక్షులు నాగరాజు మూడవ వార్డు కౌన్సిలర్ కందునూరి సమతా కుమార్, ఏ గోలపు సదయ్య గౌడ్ గుడ్ల వెంకటేష్ భూసారపు సంపత్ తదితరులు పాల్గొన్నారు.



## ఏమి లేని కోటీశ్వరుడు ఏ గోలపు సదన్న కొనసాగుతున్న సేవా కార్యక్రమాలు

### పేద ఆడబిడ్డ పెళ్లికి అండగా ఏగోలపు కుమార్ గౌడ్ చారిటబుల్ ట్రస్టు

**సుల్తానాబాద్,మార్చి 14 జనంసాక్షి) :**
ఏమి ఉన్నా లేకున్నా, సేవా కార్యక్రమాలను మాత్రం ఆపకుండా నిత్యం కొనసాగిస్తూనే ఉన్నాడు ఏ గోలపు సదయ్య గౌడ్. కోట్ల రూపాయలు నా కూడా సేవా కార్యక్రమాలు చేయలేని కొందరైతే, ఏమి లేకున్నా, కోటీశ్వరుని వలె నిత్యం సామాజిక సేవలో సహాయ సహకారాలు అందిస్తూనే ఉంటాడు, మన ఏ గోలపు సదన్న, వివరాలలోకి వెళితే మున్సిపల్ పరిధిలోని ఇందిరానగర్ లో నివాసముంటున్న పేద కుటుంబానికి చెందిన బాలసాని రజిత - కరుణాకర్ కూతురు ప్రత్యూష వివాహానికి ఏగోలపు కుమార్ గౌడ్ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో ట్రస్టు అధ్యక్షుడు ఏగోలపు సదయ్య గౌడ్ బియ్యం పెళ్ళి కూతురు ప్రత్యూష కు పెళ్ళీ చీర అందజేశారు. ట్రస్టు అధ్యక్షుడు ఏగోలపు సదయ్య గౌడ్ గారు మాట్లాడుతూ, గత 22 సంవత్సరాల నుండి ఇప్పటి వరకు పెద్దపల్లి నియోజకవర్గంలోని నిరుపేద కుటుంబాలకు పలు సేవకార్యక్రమాలు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గుడ్ల వెంకటేష్, బైరగోని ప్రభాకర్,వేముల అనీల్, సెపూరీ రవీందర్, ఆనపురం సతీష్, ఆనపురం శ్రీనివాస్, సామల మల్లేశం,వేముల కిరణ్,ఆనపురం రమేష్,మంద శ్రీనివాస్,పోచంపల్లి సుజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతి పరీక్ష కేంద్రాల్లో ప్రతిష్ఠ బందోబస్తు ఏర్పాటు.

### ఏర్పాట్లు పరిశీలించిన ఎంఈఓ గంగారం, సీఐ వెంకటేష్



**గంభీరావుపేట మార్చి 14(జనంసాక్షి);**
రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలంలోని కేజీ టు పీజీ ఆవరణలో జరుగుతున్నటువంటి పదవ తరగతి పరీక్షలు ప్రారంభం కావడంతో శనివారం రోజు పరీక్ష కేంద్రాలను పరిశీలించిన సీఐ వెంకటేష్గం ఎంఈఓ గంగారం , పరీక్ష కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ప్రతిష్ట బందోబస్తు ఏర్పాటు చేశామని విద్యార్థులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ముందస్తు చర్యలు చేపట్టారు , వారు మాట్లాడుతూ ముందుగా విద్యార్థులకు శుభాకాంక్షలు తెలుపుతూప్రశాంతమైన వాతావరణంలో విద్యార్థులు పరీక్షలు రాయాలని, మండలంలో మొత్తం విద్యార్థులు 575 విద్యార్థులు పరీక్షలు రాస్తున్నట్టు తెలిపారు, సిఐ వెంకటేష్ మాట్లాడుతూ పరీక్ష కేంద్రాల్లో ప్రతిష్ట బందోబస్తు ఏర్పాటు చేశామని విద్యార్థులు ప్రశాంతమైన వాతావరణంలో విద్యార్థులు పరీక్షలు రాయాలని పరీక్ష కేంద్రానికి 30 నిమిషాల ముందే చేరుకోవాలని తెలిపారు.

## రుద్రంగిలో ప్రశాంతంగా ప్రారంభమైన పదో తరగతి పరీక్షలు



**రుద్రంగి, మార్చి 14 (జనం సాక్షి)**రుద్రంగి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పరీక్షా కేంద్రంలో శనివారం పదవ తరగతి వార్షిక పరీక్షలు అత్యంత కట్టుదిట్టమైన ఏర్పాట్ల మధ్య ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి.స్థానిక తహశీల్దార్ పుష్పలత పరీక్షా కేంద్రాన్ని సందర్శించి, పరీక్షల నిర్వహణ తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె విద్యార్థులకు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. అలాగే కృష్ణహరి ఆధ్వర్యంలోని ఫ్లయింగ్ స్క్వాడ్ బృందం పరీక్ష కేంద్రాన్ని తనిఖీ చేసింది. పరీక్షలు పారదర్శకంగా జరుగుతున్నాయని, ఎటువంటి మాల్‌ప్రాక్టీస్ కేసులు నమోదు కాలేదని అధికారులు సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ పరీక్షా కేంద్రంలో మొత్తం 199 మంది విద్యార్థులు పరీక్ష రాయాల్సి ఉండగా, వారిలో 198 మంది హాజరయ్యారని, ఒక విద్యార్థి గైర్హాజరైనట్లు చీఫ్ సూపరింటెండెంట్ శ్రీధర్ రాజు వెల్లడించారు.మండల విద్యాధికారి నల్లపురి రామకృష్ణ పరీక్షా కేంద్రంలోని వసతులను స్వయంగా పర్యవేక్షించారు. విద్యార్థులు ఎటువంటి ఒత్తిడికి లోనుకాకుండా, ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాసేలా తాగునీరు, వెలుతురు వంటి అన్ని సౌకర్యాలు కల్పించినట్లు తెలిపారు.మండలంలోని జెడ్పిహెచ్ఎస్ రుద్రంగి లో 63,కేజీబీవీ పాఠశాలలో 39,మానాల జెడ్పిహెచ్ఎస్ లో 19,కేరళ హై స్కూల్ లో 25, కృష్ణవేణి హై స్కూల్ లో 52 మొత్తం విద్యార్థులు హాజరైనట్లు పరీక్షా కేంద్రం చీఫ్ సూపర్డెంట్ కే శ్రీధర్ రాజు, డిపార్ట్మెంటల్ ఆఫీసర్ లచ్చి రెడ్డి లు తెలిపారు. ఇట్టి పరీక్షలు నేటి నుండి వచ్చే నెల 13 వరకు జరగనున్నట్లు తెలిపారు.

## ధావన్ పెల్లి ఆలయానికి రేకులు వితరణ చేసిన దాతలు



**రాయికల్ - జనం సాక్షి:** రాయికల్ మండలం దావన్ పెల్లి గ్రామంలో  పోచమ్మ దేవాలయం ముందు నీడ లేకపోవడం తో పోచమ్మ తల్లి కి మొక్కులు చెల్లించుకునే భక్తులు ఇబ్బందులు పడుతున్నారు.ఈ విషయం తెలుసుకున్న  దాతలు మాలవత్ వెంకటేష్ శ్రీ వెంకటేశ్వర దస్తవేజులేఖరి రాయికల్ ఎర్ర రాజేశం అండ్ సన్ బట్టల దుకాణం రాయికల్ భూక్య తిరుపతి లు పోచమ్మ దేవాలయం ముందర రేకులు వెయ్యడానికి ముందుకు వచ్చారు.అవసరమైన రేకులను విరాళంగా అందించారు.వీరి దాతృత్వ స్వభావాన్ని  దావన్ పెల్లి గ్రామస్తులతో పాటు గ్రామ సర్పంచ్ మాలవత్ ప్రసాద్, వార్డు సభ్యులు పలువురు అభినందించారు.

## పదవ తరగతి పరీక్ష కేంద్రాల్లో ప్రతిష్ట బందోబస్తు ఏర్పాటు

### ఏర్పాట్లు పరిశీలించిన ఎంఈఓ గంగారం, సీఐ శ్రీనివాస్



**గంభీరావుపేట మార్చి 14(జనం సాక్షి);**రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలంలోని కేజీ టు పీజీ ఆవరణలో జరుగుతున్నటువంటిపదవ తరగతి పరీక్షలు ప్రారంభం కావడంతో శనివారం రోజు పరీక్ష కేంద్రాలను పరిశీలించిన సీఐ శ్రీనివాస్ ఎంఈఓ గంగారం, పరీక్ష కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ  ఘటనలు జరగకుండా ప్రతిష్ట బందోబస్తు ఏర్పాటు చేశామని  విద్యార్థులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ముందస్తు చర్యలు చేపట్టారు , వారు మాట్లాడుతూ  ముందుగా విద్యార్థులకు శుభాకాంక్షలు తెలుపుతూప్రశాంతమైన వాతావరణంలో విద్యార్థులు పరీక్షలు రాయాలని, మండలంలో మొత్తం విద్యార్థులు 575 విద్యార్థులు పరీక్షలు రాస్తున్నట్టు తెలిపారు, శ్రీనివాస్ మాట్లాడుతూ పరీక్ష కేంద్రాల్లో ప్రతిష్ట బందోబస్తు ఏర్పాటు చేశామని విద్యార్థులు ప్రశాంతమైన వాతావరణంలో విద్యార్థులు పరీక్షలు రాయాలని పరీక్ష కేంద్రానికి 30 నిమిషాల ముందే చేరుకోవాలని తెలిపారు.

# ముస్లిం మైనారిటీలు అంటే కెసిఆర్‌కు అమితమైన ప్రేమ

### ముస్లిం మైనారిటీలకు రంజాన్ తోఫా పంపిణీ

### బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు వ్యాల్ల హరీష్ రెడ్డి



**గోదావరిఖని, జనంసాక్షి :**రామగుండం నియోజకవర్గం ముస్లిం మైనారిటీ కుటుంబాల కు అత్యంత పవిత్రమైన రంజాన్ పండుగ సందర్భంగా శనివారం గోదావరిఖని మార్కండేయ కాలనీలోని శ్రీ లక్ష్మి ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు, వి హెచ్‌ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు వ్యాల్ల హరీష్ రెడ్డి, రాష్ట్ర మైనారిటీ నాయకులు ముస్లిం కుటుంబాలకు రంజాన్ తోఫా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా హరీష్ రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు కు రాష్ట్రంలోని నిరుపేద కుటుంబాలను ముస్లిం మైనారిటీ క్రిస్టియన్ హిందూ సమాజంలోని ప్రతి పేదవారిని ఆదుకోవాలని లక్ష్యంతో షాదీ ముబారక్ కళ్యాణ లక్ష్మి మహిళలకు, వృద్ధులకు పెన్షన్లు, రంజాన్ తోఫా, క్రిస్టియన్లకు దుస్తులు, మహిళలకు బతుకమ్మ చీరలు, దళితులకు దళిత బంధు, రైతులకు రైతుబంధు, ప్రతి ఇంటికి మంచినీరు, సాగునీరు, వివిధ వర్గాలకు ప్రభుత్వం ద్వారా కార్పొరేషన్ ఏర్పాటు చేసి రుణాలు మంజూరు చేశారని గుర్తు చేశారు. వారి అడుగుజాడల్లో నడవాలని ఆకాంక్షిస్తూ అమెరికాలో ఉన్నప్పుడే వి హెచ్ ఆర్ ఫౌండేషన్ ద్వారా పేదవారిని ఆదుకోవాలని సామాజిక సేవ ముస్లింలకు ఆటో డ్రైవర్లకు ఆపదలో ఉన్నవారికి విభిన్న వర్గాల పేదవారికి అత్యవసర ఆదుకుంటున్నానని తెలిపారు. బిఆర్ఎస్ పాలనలోనే రామగుండంలోని యువతను ఉన్నతంగా చదువుకున్న వారికి ఉపాధి కల్పించేలా ఐటి టవర్ ఏర్పాటుకు అప్పటి ప్రభుత్వం ద్వారా 25 కోట్లు అనుమతి మంజూరు చేయించానని పేర్కొన్నారు. రామగుండం నియోజకవర్గంలో సేవ చేయాలనే తపనతో ఇక్కడికి వచ్చానని తనకు వస్తున్న మద్దతు ప్రజా ఆదరణను చూసి ఓర్వలేక అనేక ఆరోపణలు ఇబ్బందులకు కూడా గురి చేశారని గుర్తు చేశారు. రామగుండం నియోజకవర్గం లో కాంగ్రెస్ ప్రభుత్వ ఏర్పాటు తర్వాత హైదరాబాదులో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హైడ్రా పేరుతో పేదల ఇల్లు పోలుస్తున్నారని ఇక్కడ మక్కాన్సింగ్ ఎమ్మెల్యేగా ఉపాధి పొందుతున్న నిరుపేదల గూడు, ఇల్లు కూల్చుతున్నాడని, తను మాత్రం బూడిద తదితర అక్రమ దందాలతో కోట్లు కొల్లబడుతున్నాడని ఆరోపించారు. ప్రశ్నించే గొంతుకలను వివిధ రకాలుగా బెదిరింపులకు గురి చేస్తే బిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో అభివృద్ధి పేరిట ఎన్టిపిసి లో సుమారు 30 ముస్లిం కుటుంబాలు రోడ్డున పడ్డాయని గోదావరిఖని చౌరస్తా ప్రాంతంలో కూడా అధిక శాతం ముస్లింలే ఉపాధి కోల్పోయారని అన్నారు. రాబోయే రోజుల్లో కేసిఆర్ ప్రభుత్వం రావాలని ప్రజలు ఎదురు చూస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఎండి జమిలుద్దీన్ అహ్మద్, టిఆర్ఎస్ పార్టీ అధికార ప్రతినిధి ఎండి జాహిద్ పాషా, మాజీ కో ఆప్షన్ మెంబెర్ తస్నింబాను, హస్సన్ చిస్తి, అబ్దుల్ ఖాదీర్, ఏజాస్ షరీఫ్, ముజీబ్, సయ్యద్, అక్బర్, అతరోద్దీన్, పర్స స్వాతి, జీనత్, బక్కి కిషన్, బొబ్బిలి సతీష్, బూరుగు వంశీ క్రిష్ణ, సాయి, బోట్లపోచం, సిగిరి రాము, కొండా సురేష్, అనిల్, పోయిల రవి, కడమండ శ్రీహరి, యుగంధర్, తదితరులు పాల్గొన్నారు.

# నగరపాలక సంస్థ కార్యాలయం పరిసరాలు

- పరిశుభ్రంగా అహల్లాదకరంగా ఉండాలి
- నగర మేయర్ మహంకాళి స్వామి



**గోదావరిఖని, జనంసాక్షి :**మునిసిపల్ కార్పొరేషన్ కార్యాలయం ఆవరణ సుందరంగా తీర్చిదిద్దాలని రామగుండం నగర మేయర్ మహంకాళి స్వామి అన్నారు. ప్రజా పాలన ? ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా నగర  పాలక సంస్థ కార్యాలయ ఆవరణ శుభ్రపరిచే స్పెషల్ డ్రైవ్ కార్యక్రమాన్ని శనివారం ఆయన ప్రారంభించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటా ,బయటా స్వచ్చంగా ఉంచుకోవాలనే ఆలోచనతో  కార్యాలయ ఆవరణ పరిశుభ్ర పరిచే కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు . . కాలువ పరిసర ప్రాంత వాసులతో మాట్లాడి వారి ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. పెద్ద కాలువ నుండి దుర్గనీధనీ రాకుండా 2 ఎ మోరీ వరకు బాక్స్ డ్రెయిన్ నిర్మాణం చేపట్టడానికి నిధులు మంజూరు చేయించి సాధ్యమైనంత త్వరలో  పనులు పూర్తి  చేయిస్తామని ఎంఎల్ఎ రాజ్ ఠాకూర్ హామీ ఇచ్చారని అన్నారు. . తమ వీధిలో  రోడ్డు సరిగా లేదని కొంత మంది దృష్టికి తీసుకురాగా రెండు నెలల్లో రోడ్డు నిర్మాణం పూర్తి చేయిస్తామని హామీ ఇచ్చారు. ఎట్టి పరిస్థితుల్లోను ప్రజలు  చెత్త బహిరంగ ప్రదేశాలలో కాలువల్లో పడ వేయకూడదని మునిసిపల్ సిబ్బందికి అందించి సహకరించాలని   కోరారు. యాభయ్ రూపాయలు చెల్లిస్తే నెలంతా చెత్త తీసుకువెళ్లడానికి మునిసిపల్ సిబ్బందికి ఇంటి ముందు వస్తున్న నేపథ్యంలో చెత్త బయట పడవేసే వారికి ఇక ముందు జరిమానాలు విధించడం జరుగుతుందని అన్నారు. ఎంఎల్ఎ రాజ్ ఠాకూర్ ఆశయం మేరకు స్వచ్ఛ రామగుండం సాధన లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని అన్నారు. కాగా ఈ సందర్భంగా ఇందిరమ్మ పథకం కింద ఇల్లు నిర్మించుకుంటున్న లబ్దిదారు వెంకటేష్ ను అభినందించారు . ఇందిరమ్మ ఇల్లు పథకం అమలు చేయడాన్ని  రామగుండం శాసన సభ్యులు ఎం ఎస్. రాజ్ ఠాకూర్ ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారని అన్నారు. మొదటగా స్థలం ఉండి ఇల్లు లేనివారికి ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం చేయిస్తున్నారని అన్నారు .  స్థలం లేని వారికి స్థలం చూయించి ఇల్లు నిర్మించే ప్రయత్నం కూడా కొనసాగుతున్నదని అన్నారు. డిప్యూటీ మేయర్ పాత పెల్లి ఎల్లయ్య, పలువురు కార్పొరేటర్ లతో పాటు నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకట స్వామి , ఎస్ . ఇ . గురువీర , ఇ ఇ . పి వి రామన్ , డి . ఇ షాభాజ్ , ఎ ఇ లు తేజస్విని , జమీల్ , టి పి ఎస్ నవీన్ , సూపరింటెండెంట్ పబ్బాల శ్రీనివాస్ , ఎన్విరాన్ మెంటల్ ఇంజనీర్ మధుకర్ , మెప్మా సి ఓ లు , ఆర్ పి లు పాల్గొన్నారు.

# మానవత్వాన్ని చాటుకున్న ప్రవీణ్ స్వచ్ఛంద సేవా సంస్థ



**గంభీరావుపేట మార్చి 14 (జనం సాక్షి):**మానవత్వాన్ని చాటుకున్న ప్రవీణ్ స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు అనారోగ్యంతో బాధపడుతున్న యువకుడికి రక్తదానం ముందుకొచ్చిన స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు వివరాల్లోకెళ్తే రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం చెందిన గజ సింగవరం గ్రామానికి చెందిన పంతం నితిన్ అనారోగ్యంతో నిమ్స్ హాస్పిటల్లో చికిత్స పొందుతున్నాడు అత్యవసరంగా రక్తం అవసరమని సమాచారం అందడంతో ప్రవీణ్ సేవా సంస్థ ఆధ్వర్యంలో కూడేల్లి ప్రవీణ్ కుమార్, అంగూరు శ్రీనివాస్, మోతే శ్రీకాంత్, బండమీది తిరుపతి నలుగురు ఆసుపత్రి చేరుకొని రక్తదానం చేశారు వారికి నితిన్ కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు,

# ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ - మనాలి పెళ్లిరోజు పురస్కరించుకొని

## అనాథ పిల్లలకు బియ్యం.. పండ్ల పంపిణీ



**గోదావరిఖని, జనంసాక్షి :**రామగుండం శాసనసభ్యులు. .ప్రియతమ నాయకులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాగూర్ - మనాలి ఠాగూర్ పెళ్లిరోజు పురస్కరించుకొనికాంగ్రెస్ లీగల్ సెల్ అధ్యక్షులు కొప్పుల శంకర్ ఆధ్వర్యంలో రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ మనాలి ఠాగూర్ పెళ్లిరోజు పురస్కరించుకొని అమ్మ పరివార్ అనాథ పిల్లల ఆశ్రమంలో పిల్లల మధ్యలో పెళ్లి రోజు కేకును రామగుండం మేయర్ మహంకాళి స్వామి వారి చేతుల మీదుగా కేక్ కట్ చేశారు. అనంతరం ఆశ్రమ పిల్లలకు నిర్వాహకులకు బియ్యము, పండ్ల పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా మేయర్ మహం కాళి స్వామి మాట్లాడుతూ రామగుండం నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో తీసుకువెళ్లడానికి తమ వంతుగా శ్రీరామ చంద్రునికి సీతమ్మకు లాగా ఎల్లప్పుడూ తన వెంట ఉండి బడుగు బలహీన వర్గాలను ఆదుకొని ప్రతి వారిని ప్రేమతో హక్కును చేర్చుకునే ఈ దంపతులు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఆ భగవంతుని కోరుకుంటూ ఈ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న వారి చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు ఎలాంటి ఆటంకాలు లేకుండా సజావుగా నడపాలని ఆ భగవంతుని వేడుకుంటున్నారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు కాంగ్రెస్ సీనియర్ నాయకులు కాలువ లింగస్వామి, పట్టణ అధ్యక్షులు, సుతారి లక్ష్మణ్ బాబు, కార్పొరేటర్లు దాసరి ఉమా సాంబమూర్తి, డేవిడ్ రాజ్, దాసరి విజయ్, బాబుమియా, స్వప్న, మానస, అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడరు, ముస్కే రవికుమార్ యాదవ్, బోయిన శ్రీనివాస్, యాకూబ్, పోయిల సాగర్, వంశీ, తదితరులు పాల్గొన్నారు.

# యు.రాములు మరణం కార్మిక ఉద్యమాలకు తీరని లోటు



## గుజ్జుల సత్యనారాయణ రెడ్డి

గోదావరిఖని, జనంసాక్షి :సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజా పంథా పార్టీ ఆధ్వర్యంలో అమరుడు, కార్మిక ఉద్యమ నేత యు.రాములు 22వ వర్ధంతి సభ జరిగింది. యు. రాములు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన అనంతరం సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజా పంథా కరీంనగర్ ఉమ్మడి జిల్లా సహాయ కార్యదర్శి గుజ్జుల సత్యనారాయణ రెడ్డి, టి యు సి ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు తోకల రమేష్, ఈసంపల్లి రాజేందర్ మాట్లాడుతూ× కామ్రేడ్ యు రాములన్న మరణం కార్మిక ఉద్యమాలకు తీరని లోటు. సంఘటిత అసంఘటిత రంగ కార్మిక వర్గం కోసం తన ఊపిరి ఉన్నంతకాలం పనిచేసిన విప్లవకారుడు యు రాములన్న నేడు మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను అమరుల స్ఫూర్తితో ప్రతిఘటించాల్సిన అవసరం ఉన్నది. నూతన లేబర్ కోడ్ లకు వ్యతిరేకంగా బలమైన కార్మిక ఉద్యమాలు నిర్మించాల్సిన అవసరం ఉన్నది. రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో కార్మిక ఉద్యమాలను విస్తృతం చేయాల్సిన అవసరం ఉన్నది సింగరేణి పరిరక్షణ కోసం, ఎన్ టి పి సి, ఆర్ ఎఫ్ సి ఎల్ కార్మిక వర్గం హక్కుల కోసం అమరుల ఆశయాల సాధనలో ముందుకు సాగుదాం అని రాములన్న ఆశయాలను భుజాన వేసుకొని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ×ఇంకా ఈ సభలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజా పంథా కరీంనగర్ ఉమ్మడి జిల్లా కార్యదర్శి జూపాక శ్రీనివాస్, జిల్లా నాయకులు గుమ్మడి వెంకన్న, మార్త రాములు, తిగుట్ల రాములు, ఇనుగాల రాజేశ్వర్, తుళ్ల శంకర్, చిలుక శంకర్, వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతా



**చొప్పదండి, మార్చి 14( జనం సాక్షి ):** చొప్పదండి నియోజక వర్గంలోని ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేసి నియోజకవర్గమును అభివృద్ధిలో ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పేర్కొన్నారు. చొప్పదండిమండల పరిషత్ కార్యాలయంలో సర్పంచులు, పంచాయితీ కార్యదర్శులు, మండల ఉన్నతాధికారుల సమీక్ష సమావేశానికి మేడిపల్లి సత్యం హాజరై రాబోవు వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని గ్రామాలలో నీటి ఎద్దడి రాకుండా చూసుకోవాలని దిశా నిర్దేశం చేశారు. గ్రామాల వారీగా మంజూరైన ఉపాధి హామీ సీసీ రోడ్లు, అంగన్వాడీ కేంద్రాలు, గ్రామ పంచాయతీ భవనాలు, మహిళా సంఘ భవనాలను తొందరగా పూర్తి చేయాలని కోరారు. రాబోవు రోజుల్లో కూడా మండలానికి అధిక నిధులు మంజూరు చేసి అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నందు మండలంలోని 60 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి/షాది ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ వడ్లూరి సరిత, వైస్ చైర్ పర్సన్ పెరుమాండ్ల మానస, మార్కెట్ ఛైర్మన్ కొత్తూరు మహేష్, మండల కాంగ్రెస్ నాయకులు, వివిధ గ్రామాల సర్పంచులు, పంచాయితీ కార్యదర్శులు,అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అమృత్ మిత్ర మహోత్సవంలో అనిత



**గోదావరిఖని, జనంసాక్షి :**రామగుండం స్వశక్తి మహిళ బూర్గుల అనిత ఈ నెల 13 న న్యూఢిల్లీ భారత మండపంలో నిర్వహించిన అమృత్ మిత్ర మహోత్సవ్ లో పాల్గొన్నారు. యాభయ్ తొమ్మిదవ డివిజన్ మార్గదర్శి స్లమ్ సమాఖ్య లో భాగమైన శ్రీ సరస్వతి మహిళా పొదుపు సంఘం సభ్యురాలు బూర్గుల అనిత అమృత్ మిత్ర గా ఎంపికై గత కొంత కాలంగా దుర్గానగర్ పార్క్ లో పనిచేస్తున్నారు. ఈ కార్యక్తమంలో పాల్గొనడానికి తెలంగాణ రాష్ట్రంలోని మున్సిపల్ కార్పొరేషన్ ల నుండి ఐదుగురిని నామినేట్ చేయగా అందులో రామగుండం నగర పాలక సంస్థ నుండి అనిత కు అవకాశం లభించింది.

## అనారోగ్య బాధితులకు అండగా మంత్రి శ్రీధర్ బాబు



**మంథని, (జనంసాక్షి) :** తెలంగాణ రాష్ట్ర ఐటి, పరిశ్రమల, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సీఎంఆర్ఎఫ్ ద్వారా మంథని నియోజకవర్గ పరిధిలోని మంథని మండలంలోని గుంజపడుగు గ్రామానికి చెందిన చెందిన ఆకుల రామ్మూర్తి కి 2 లక్షలు ఎల్ఓసి మంజూరు చేసి ఇప్పించారు. రామ్మూర్తి నిమ్స్ ఆస్పత్రిలో అనారోగ్యంతో చేరి చికిత్స పొందుతున్నట్లు సహాయం కొరకు మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కి తెలుపగా వెంటనే సీఎం సహాయ నిధి ద్వారా వైద్య ఖర్చుల నిమిత్తం వీరికి 2.00 లక్షలు మంజూరు చేయించారు. మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆస్పత్రి సహాయకులు శనివారం వారికి ఎల్ఓసి మంజూరు కాపీని హైదరా బాద్ లో అందజేశారు. ఎల్ఓసి మంజూరు చేయించిన మంత్రి శ్రీధర్ బాబుకు సదరు బాధిత కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలి యజేశారు.

# మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

## అధికార ప్రతినిధి అరవింద్ రావు



**యైటింక్లయిన్ కాలనీ మార్చి 14 (జనంసాక్షి):** మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని అధికార ప్రతినిధి అరవింద్ రావు అన్నారు. శనివారం సింగరేణి సంస్థ మహిళల ఎదుగుదలకు ప్రోత్సహిస్తుందని అందులో భాగాంగానే ఈ నెల 18వ తేదిన జరుపబోతున్నా అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని సింగరేణి సంస్థ 8వ కాలనీలోని సిఈఆర్ క్లబ్‌లో ఉద్యోగుల భార్యమణులకు, సేవాసమితి సభ్యులకు, కాలనీ మహిళలకు త్రో బాల్, బాల్ ఇన్ ద బాస్కెట్, లెఫ్ట్ రైట్ ఆటలపోటీలు నిర్వహించారు. ఈ పోటీలకు వంద మందికి పైగా మహిళలు ఉత్సాహంగా పాల్గొనగా గెలుపొందిన మహిళలకు ఈ నెల 18న ఎన్ సిఒఏ క్లబ్‌లో జరుగు మహిళా దినోత్సవంనాడు బహుమతి ప్రధానం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో స్పోర్ట్స్ సూపర్‌వైజర్ నరెందర్ రెడ్డి, సేవాసమితి కో-ఆర్డినేటర్ గొర్రె అనూష, దీప్తి, సేవా మహిళలలు మంద మంజుల, కళావతి, తదితరులు పాల్గొన్నారు.

# డిజీల్ బోజర్లను ప్రారంభించిన ప్రాజెక్టు అధికారి



యైటింక్లయిన్ కాలనీ మార్చి 14 (జనంసాక్షి): సింగరేణి సంస్థ ఆర్జీ-2 ఏరియా ఓసీపీ-3 ప్రాజెక్టులో రెండు నూతన డీజీల్ బోజర్లను శనివారం ప్రాజెక్టు అధికారి ఉదయ్ హరిజన్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ... భద్రతా ప్రమా ణాలను పాటిస్తూ మెగా ప్రాజెక్టుకు సంస్థ నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాలను సాధించాల న్నారు. ప్రాజెక్టులోని అన్ని యంత్రాలను సద్వినియోగం చేసుకోవాలని ఉద్యోగులకు సూచిం చారు. ఈ కార్యక్రమంలో గుర్తింపు సంఘం ఎఐటియూసి బ్రాంచ్ సెక్రటరీ జిగురు రవీందర్, ప్రాజెక్ట్ ఇంజనీర్ రాజాజీ, మేనేజర్ భరత్ కుమార్, బేస్ వర్క్‌షాప్ ఇన్చార్జి రాజశేఖర్, షావల్స్ ఇంచార్జ్ నాగేశ్వరరావు, డ్రిల్స్ ఇన్చార్జ్ రామకిషోర్, డివై ఎస్ఈ రామకృష్ణ, సంక్షేమాధికారి అజీజ్, ప్రాజెక్ట్ ఫిట్ సెక్రటరీ మహెందర్ తదితరులు పాల్గొన్నారు.

# కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి



**చొప్పదండి ,మార్చి 14 (జనం సాక్షి):** రైతుల సౌకర్యార్థం చొప్పదండి వ్యవసాయ మార్కెట్ ఆవరణలో చొప్పదండి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కందుల కొనుగోలు కేంద్రంలో రైతులు తాము పండించిన కందులను విక్రయించి మద్దతు ధరను పొంది కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పేర్కొన్నారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కందుల కొనుగోలు కేంద్రాన్ని చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులు తాము పండించిన పంటను ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో అమ్ముకొని ప్రభుత్వం కల్పించే మద్దతు ధరను పొందగలరని తెలిపారు. ప్రస్తుతం కందులు క్వింటాలకు 8000 రూపాయల చొప్పున చొప్పదండి సహకార సంఘం ఆధ్వర్యంలో మార్కుఫెడ్ ద్వారా వ్యవసాయ మార్కెట్ కమిటీ చొప్పదండిలో కొనుగోలు చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ అధ్యక్షుడు చైర్మన్ కొత్తూరు మహేష్ ,ఉపాధ్యక్షులు మునిగాల రాజేందర్ ,చొప్పదండి మున్సిపల్ చైర్ పర్సన్ వడ్లూరి సరిత, ఉపాధ్యక్షురాలు పెరుమాండ్ల మానస, కౌన్సిలర్లు గుర్రం రాజేందర్రెడ్డి ,కొట్టే సునీత- అశోక్, గుర్రం సుజిత్, కునమల్ల రాజశేఖర్, పిట్టల వెంకటేష్, సురేష్,మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి మార్కెట్ కార్యదర్శి రాజేశ్వరి, మార్కుఫెడ్ జిల్లా మేనేజర్ గౌరీ నాగేశ్వర్, చొప్పదండి సహకార సంఘ కార్యదర్శి కళ్లెం తిరుపతిరెడ్డి, సిబ్బంది రమణారెడ్డి, శంబయ్య, మోహన్ లు పాల్గొన్నారు.

# కోతుల బాధ లేకుండా చేస్తాం

## 4 వ వార్డ్ కౌన్సిలర్ ఎరుకల స్రవంతి రమేష్ బాబు



**మంథని, (జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లా మంథని మున్సిపల్ పరిధిలో కోతుల బాధ లేకుండా చేస్తామని 4వ వార్డ్ కౌన్సిలర్ ఎరుకల స్రవంతి రమేష్ బాబు తెలిపారు. ఇందులో భాగంగా శనివారం 4 వార్డు పరిధిలో ప్రత్యేకంగా కోతులను పట్టడానికి బోన్ ఏర్పాటు చేసినట్లు ఆయన వివరించారు. కోతుల సంచారం అధికంగా ఉండడంతో జనజీవనం ప్రశ్నార్థకమవుతుంది. గతంలో కన్నా కోతుల సంచారం అధికం కావడంతో ప్రజలు బెంబేలెత్తిపో తున్నారు. మున్సిపల్ ఎన్నికల సమయంలో నాలుగో వార్డ్ కౌన్సిలర్ ఎరుకల స్రవంతి రమేష్ బాబు ఇచ్చిన మాట ప్రకారం శనివారం నాడు గంగాపురి ప్రభుత్వ పాఠశాలలో కోతులకు ప్రత్యేకమైన బోను ఏర్పాటు చేశారు. మున్సిపల్ ఎలక్షన్ అనంతరం మంథని మున్సిపల్ ఆఫీసులో పత్రికా సమావే శంలో మున్సిపల్ చైర్మన్ ఒడ్నాల శ్రీనివాస్, వైస్ చైర్మన్ ముస్కుల సయేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి వార్డు కౌన్సిలర్లు కోతుల బెడద లేకుండా చర్యలు తీసుకుంటామని ప్రజల వద్ద వాగ్దానం చేశారు. ఇందులో భాగంగా ప్రత్యేకంగా మున్సిపల్ ఇందుకు సంబంధించిన సిబ్బందిని నియమించి ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ప్రత్యేకంగా కోతుల కొరకు నియమించిన సిబ్బంది నిరంతరం మున్సిపల్ పరిధిలోని అన్ని వాడల్లో ఈ కార్యక్రమం చేయనున్నట్లు నాలుగో వార్డ్ కౌన్సిలర్ ఎరుకల స్రవంతి రమేష్ బాబు తెలిపారు.

# నీటిపారుదల శాఖ ఈఈఎస్‌సికి వినతి పత్రం అందించిన రైతులు



**ముస్తాబాద్ మార్చి 14 (జనం సాక్షి)** సిద్దిపేటలోని ఈఈఎస్‌సికి మోహిని కుంట గ్రామ రైతుల తో కలిసి బిఆర్ ఎస్ పార్ సీనియర్ నాయకులు మాజీ రైతు బంధు అధ్యక్షులు కల్వకుంట్ల గోపాల్ రావు ఆధ్వర్యంలో వినతి పత్రం అందించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ మండలంలో చేతికి వచ పంట పొలాలు ఎండిపోకుండా ఉండాలంటే సాగునీరుకు మీరు అందించి రైతులను ఆదుకోవాలని నీటిపారుదల శాఖ అధికారులను వేడుకున్నారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పది సంవత్సరాల కాలంలో తెలంగాణ రాష్ట్ర ప్రజలకు లాంటి నష్టం వాటిల్లకుండా సంవత్సరానికి రెండు పంటలు పండే విధంగా మల్లన్న సాగర్ రంగనాథ్ సాగర్ నుండి ఎగువ మానేరు మండుటెండల్లో వ్యవసాయానికి అందించినటువంటి ఘనత కేసిఆర్దే ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను పట్టించుకోవడం లేదు. ముస్తాబాద్ మండలంలోని రైతులు అప్పులు చేసి వ్యవసాయం చేస్తే అప్పుల బాధకు ఆత్మహత్య చేసుకునే పరిస్థితి ఏర్పడుతుంది. ఊరియకు ఒక్క యాప్, వల్ల రైతులకు తెలుగ తెలియక నష్టపోతున్నారు. రెండు లక్షల రుణమాఫీ ఇంతవరకు కూడా పూర్తి చేయలేదు, రైతు బంధువు రాలేదు రాహుల్ గాంధీకి మాత్రం రైతుబంధు పోతుంది. రైతుల పొట్ట కొట్టి రాహుల్ గాంధీ పొట్ట నింపుతుంది కాంగ్రెస్ ప్రభుత్వం. కందుల చెరువు నుండి రాజక్కపేట కొత్తచెరువు నుండి మోహినికుంట దాకా మల్లన్నసాగర్ నీటిని విడుదల చేసి ప్రవాహం కొనసాగించాలని కోరుచున్నాము. చెల్లాపూర్ కందుల చెరువు నుండి, రాజక్క పేట కొత్తచెరువు నుండి మోహినికుంట ముస్తాబాద మండలో చివరి ఆయకట్టు వరకు వ్యవసాయానికి నీరు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బిల్లం మురళి,మోహినికుంట రైతులు కల్వకుంట్ల శ్రీనివాసరావు, బాబు, రాజం రాజేశం యాదవ్, సత్తయ్య మోహినికుంట రైతులు తదితరులు పాల్గొన్నారు

# హుజురాబాద్‌లో ఈవీ ఎలక్ట్రిక్ బైక్ షో రూమ్‌ను ప్రారంభించిన వొడితల ప్రణవ్



**హుజురాబాద్, మార్చి 14 (జనం సాక్షి ) :**హుజురాబాద్ పట్టణంలోని వరంగల్ రోడ్ లో మాచర్ల రాజు గౌడ్ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఈవి ఎలెక్ట్రిక్ బైక్ షోరూంను శనివారం హుజురా బాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ సుహాసిని, కౌన్సిలర్లు, సీనియర్ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ముస్లిం కుటుంబాలకు తోఫా కిట్ల పంపిణీ



**మంథని, ( జనంసాక్షి ) :** పవిత్ర రంజాన్ పండుగను పురస్కరించుకుని తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా ముస్లిం కుటుంబాలకు తోఫా కిట్లను పంపిణీ చేస్తోంది. ఈ కార్యక్రమంలో భాగంగా తెలంగాణ రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు కమాన్‌పూర్ మండలంలోని కమాన్‌పూర్, గుండారం, రొంపికుంట గ్రామాలలో ముస్లిం సోదరులకు ప్రభుత్వ తరఫున రంజాన్ తోఫా కిట్లను అందజేశారు. ఈ సందర్భంగా కమాన్‌పూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఎస్.ఎస్. అన్వర్ మాట్లాడుతూ.. రంజాన్ మాసం ముస్లిం సోదరులకు అత్యంత పవిత్రమైన కాలమని తెలిపారు. ఈ నెలలో ఉపవాసాలు పాటిస్తూ ప్రార్థనలు చేయడం ద్వారా ఆధ్యాత్మిక చైతన్యం పెంపొందించుకోవడం జరుగుతుందని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో అన్ని మతాలు, అన్ని వర్గాల ప్రజలు కలిసిమెలిసి సౌభ్రాతృత్వంతో జీవించడం గర్వకారణమని అన్నారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులకు ముందస్తుగా రంజాన్ శుభాకాంక్షలు తెలియజేస్తూ, రంజాన్ పండుగ సమాజంలో ప్రేమ, శాంతి, సేవాభావాన్ని పెంపొందించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా తోఫా కిట్లు అందుకున్న ముస్లిం కుటుంబాలు తెలంగాణ రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుకు కృతజ్ఞతలు తెలిపారు. రంజాన్ పర్వదినం సందర్భంగా ప్రభుత్వం అందిస్తున్న సహాయం తమకు ఎంతో ఆనందాన్ని కలిగించిందని పేర్కొన్నారుఈ కార్యక్రమంలో అబ్దుల్ కలీక్,కమాన్‌పూర్ ఉపసర్పంచ్ రఫీక్ సోహెల్, కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి సయ్యద్ ఇక్బాల్, వ్యవసయ మార్కెట్ కమిటి డైరెక్టర్ అబ్దుల్ రఫీక్,యువజన కాంగ్రెస్ నాయకుడు మహమ్మద్ యూసఫ్ లల్లు, మాజీ ఉపసర్పంచ్ మహమ్మద్ కలీం, మేరాజ్ హైమద్ ఖాన్, మతీన్ ఖాన్,రొంపికుంట మజీద్ కమిటీ ప్రెసిడెట్ జమీల్,ముజాహిద్, నజీబ్, గఫార్, నిజాముద్దీన్ తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమం సౌహార్ద వాతావరణంలో కొనసాగింది.

# మత్తు పదార్థాలకు దూరంగా ఉండండి

## రోడ్డు భద్రత, సైబర్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలి



**మంథని, (జనంసాక్షి) :** ప్రజాపాలన?ప్రగతి ప్రణాళిక కార్యక్రమాల్లో భాగంగా పిల్లల భద్రత,"మత్తు పదార్థాల వినియోగం?అనర్థాలు",సైబర్ నేరాలు, రోడ్డు ప్రమా దాల నివారణపై అవగాహన కార్యక్రమం మంథని పోలీసులు నిర్వహించారు. శనివారం స్థానిక నృసింహ శివ కిరణ్ గార్డెన్ లో మంథని పోలీస్ ఆధ్వర్యంలో ప్రజాపాలన?ప్రగతి ప్రణాళిక కార్యక్రమాల్లో భాగంగా పిల్లల భద్రత,"మత్తు పదార్థాల వినియోగం అనర్థాలు' ',సైబర్ నేరాలు, రోడ్డు ప్రమాదాల నివారణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్ర మానికి ముఖ్య అతిథులుగా పెద్దపల్లి డీసీపీ బి.రామ్ రెడ్డి, గోదావరిఖని ఏసిపి రమేష్, ప్రవచనకర్త నాయక్ మహారాజ్, మంథని మున్సిపల్ చైర్మన్ వోడ్నాల శ్రీనివాస్, వైస్ చైర్మన్ ముస్కుల సహేందర్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కుడుదల వెంకన్న, మంథని మున్సిపల్ కమిషనర్ మనోహర్ రెడ్డి హాజరయ్యారు. ముందుగా మంథని ఎస్ఐ రమేష్ ముఖ్య అతిథులకు పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. మత్తు పదార్థాల అక్రమ రవాణా, వినియోగంపై పోలీసులు కఠిన చర్యలు తీసుకోవడానికి సిద్ధంగా ఉన్నారని తెలిపారు. అలాగే రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా యువతలోనే జరుగుతున్నాయని పేర్కొన్నారు. నివేదికల ప్రకారం రోడ్డు ప్రమాదాల్లో 60 నుంచి 70 శాతం వరకు యువకులే బాధితులవుతున్నారని తెలిపారు. వాహనం నడిపేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, కారును నడిపే సమయంలో సీటు బెల్ట్ ధరించాలని సూచించారు. ఎప్పుడూ రహదారి ఎడమ వైపునే ప్రయాణించాలని, భారీ వాహనాలను దాటేటప్పుడు జాగ్రత్తలు పాటించాలని చెప్పారు. ముఖ్యంగా మద్యం సేవించి వాహనం నడపడం ప్రమాదాలకు ప్రధాన కారణమని హెచ్చరించారు. సైబర్ నేరాల విషయంలో కూడా విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. అపరిచితుల నుంచి వచ్చే ఫోన్ కాల్స్, ఓటీపీలు అడగడం, అనుమానాస్పద లింకులు పంపడం వంటి మోసాల పట్ల జాగ్రత్తగా ఉండాలని సూచించారు. గతంలో తల్లిదండ్రులు అపరిచితులు ఇచ్చే చాక్లెట్‌లను తీసుకోవద్దని చెప్పేవారని, ఇప్పుడు అదే మోసం మొబైల్ ఫోన్ ద్వారా వచ్చే లింకులు, మెసేజ్‌ల రూపంలో జరుగుతోందని వివరించారు. మొబైల్ ఫోన్ ద్వారా ప్రపంచంతో అనుసంధానం సాధ్యమవుతున్నప్పటికీ, అదే సమయంలో సైబర్ నేరస్థులకు కూడా అవకాశం కలుగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో మంథని మున్సిపల్ పాలకవర్గ సభ్యులు, గ్రామ సర్పంచులు, మాజీ సర్పంచులు, పోలీస్ సిబ్బంది, సుమారు 300 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

# 132 కెవి చిప్పలపల్లి విద్యుత్తు సబ్‌స్టేషన్లో సామర్థ్యం పెంపు

**ముస్తాబాద్ మార్చి 14 (జనం సాక్షి)**ముస్తాబాద్ మండలంలోని చిప్పలపల్లి గ్రామంలో ఉన్న 132/33 కె.వి సబ్ స్టేషన్ లో ఉన్న 16, ఎం వి ఏ పవర్ ట్రాన్స్ఫార్మర్ స్థానంలో 31. 5 కెపాసిటీ గల పెద్ద పవర్ ట్రాన్స్ఫార్మర్ను పెడుతున్నట్లు డివిజనల్ ఇంజనీర్, సెస్ శ్రీ ఎన్ అంజయ్య తెలిపారు. ఈ సామర్థ్యం పెంపుకై చాలా కాలం గా ప్రయత్నాలు చేస్తున్నామని ఇప్పుడు నెరవేరుతుందని తెలిపారు. ఈ ట్రాన్స్ఫార్మర్ మార్పిడి చేసే పనులు శనివారం సాయంత్రం నుండి మొదలు,ఆదివారం , సోమవారం సాయంత్రం లోగా పూర్తి చేయడానికి చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ఈ సందర్భంగా మండలంలోని ముస్తాబాద్, తెల్లుమద్ది, పోతుగల్ , గన్నెవానిపల్లి, గంభీరావు పేట మండలంలోని లింగన్నపేట, నర్మాల, కొత్తపల్లి, గంభీరావుపేట సబ్‌స్టేషన్లో పరిధిలోగల గ్రామాలకు విద్యుత్తు సరఫరాలో అంతరాయం జరిగితే ఆయా గ్రామాల లోని ప్రజలు, రైతులు, గృహ వినియోగదారు లు, వాణిజ్యం, పరిశ్రమలు మరియు ఇతర వినియోగదారులందరూ సహకరించాలని కోరుతున్నాం.



# డిజిటల్ ఎకానమీ'గా మారేందుకు సహకరిస్తాం

## కీలక రంగాల్లో వ్యూహాత్మక భాగస్వామిగా 'తెలంగాణ'

**మంథని, ( జనంసాక్షి):** డిజిటల్ ఆర్థిక వ్యవస్థగా రూపాంతరం చెందేందుకు టాంజానియాకు అవసరమైన సాంకేతిక సహకారాన్ని అందించేందుకు తెలంగాణ సిద్ధంగా ఉందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు పేర్కొన్నారు×. రాబోయే రోజుల్లో ఐటీ, టూరిజం, హెల్త్ కేర్, లైఫ్ సైన్సెస్, మహిళా సాధికారత, ఎమర్జింట్ టెక్నాలజీస్, డిజిటల్ గవర్నెన్స్, డిజిటల్ పబ్లిక్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్, స్టార్టప్, ఇన్నోవేషన్ ఎకో సిస్టం, కెపాసిటీ బిల్డింగ్, స్కిల్ డెవలెప్ మెంట్ తదితర కీలక రంగాల్లో టాంజానియాతో వ్యూహాత్మక భాగస్వామ్యానికి కాంప్రహెన్సివ్ రోడ్డు మ్యాప్ ను సిద్ధం చేస్తామన్నారు. శనివారం డా.బీఆర్ అంబేద్కర్ తెలంగాణ సచివాలయంలో టాంజానియా మినిస్టర్ ఆఫ్ కమ్యూనికేషన్, ఐటీ, ఇన్నోవేషన్ ముద్రిక్ రమదాని సోరాగా నేతృత్వంలోని అత్యున్నత స్థాయి బృందం మంత్రి శ్రీధర్ బాబుతో ప్రత్యేకంగా సమావేశమయ్యింది. 'తెలంగాణ ? టాంజానియా' మధ్య ద్వైపాక్షిక సహకారాన్ని పెంపొందించేందుకు తీసుకోవాల్సిన చర్యలు, అవకాశాలపై చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ... అంతర్జాతీయ భాగస్వామ్యాల ద్వారా తెలంగాణను దేశంలోని ఇతర రాష్ట్రాలకు రోల్ మోడల్ గా తీర్చి దిద్దాలన్నదే తమ ప్రభుత్వ సంకల్పమన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో డిజిటల్ ట్రాన్స్ ఫర్మేషన్ సామాజిక, ఆర్థిక సమ్మిళిత వృద్ధికి బలమైన పునాదిగా మారిందన్నారు. ఆ దిశగా తెలంగాణ వేసిన అడుగులు ప్రపంచ పటంలో మన రాష్ట్రానికి ప్రత్యేక బ్రాండ్ ఇమేజ్ ను క్రియేట్ చేశాయన్నారు. ఇదే స్ఫూర్తితో డిజిటల్ ఆర్థిక వ్యవస్థగా మారేందుకు టాంజానియాకు అవసరమైన సాంకేతిక సహకారం, మెంటార్ షిప్, నైపుణ్య మార్పిడి అందిస్తామన్నారు. అక్కడ ఫార్మా డిస్ట్రిబ్యూషన్ హబ్ ను ఏర్పాటు చేసేందుకు తాము సిద్ధంగా ఉన్నామని, అందుకు గల సాధ్యసాధ్యాలపై అధ్యయనం చేసి తదుపరి నిర్ణయం



తీసుకుంటామన్నారు. 'మీ సేవ' ద్వారా డోర్ స్టెప్ సిటిజన్ సర్వీసెస్ డెలివరీ, 'వీ హబ్' మార్గ నిర్దేశంలో మహిళా పారిశ్రామికవేత్తలకు ప్రోత్సహం, స్టార్టప్ ఎకో సిస్టం బలోపేతం తదితర అంశాల్లో ఒక 'నాలెడ్జ్ పార్ట్నర్'గా వ్యవహరిస్తామన్నారు. యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ ద్వారా స్కిల్లింగ్, రీ స్కిల్లింగ్, అప్ స్కిల్లింగ్ పై మార్గనిర్దేశం చేస్తామన్నారు. బ్లూ ఎకానమీ, టూరిజంలో టాంజానియా అవలంభిస్తోన్న బెస్ట్ ప్రాక్టీసెస్ పై అధ్యయనం చేసి... తెలంగాణలోనూ అమలు చేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. 'డిజిటల్ ఎకానమీగా మారాలన్న మా లక్ష్య సాధనలో తెలంగాణ లాంటి ప్రగతిశీల రాష్ట్రాల వ్యూహాత్మక భాగస్వామ్యం ఆవశ్యకం. ఐటీ, హెల్త్ కేర్, మెడికల్ టూరిజం, డిజిటల్ గవర్నెన్స్, స్టార్టప్, ఇన్నోవేషన్ ఎకో సిస్టం, లైఫ్ సైన్సెస్ తదితర రంగాల్లో సాధించిన ప్రగతి, చేపట్టిన సంస్కరణలు మాకు స్ఫూర్తిదాయకం. అందుకే... తెలంగాణతో కలిసి పని చేసేందుకు త్వరలోనే ఎంవోయూ కుదుర్చుకుంటాం' అని టాంజానియా మంత్రి ముద్రిక్ రమదాని సోరాగా పేర్కొన్నారు. ఈ సమావేశంలో టాంజానియా కమ్యూనికేషన్, ఐటీ, ఇన్నోవేషన్ మంత్రిత్వ శాఖ ముఖ్య కార్యదర్శి ఫాత్మా మబ్రూక్ ఖమిస్, జాంజిబార్ ఐసీటీ అథారిటీ సీఈవో శుకూరు అవాద్ సులేమాన్, ప్రెసిడెంట్స్ డెలివరీ బ్యూరో హెడ్ ఆఫ్ టెక్నాలజీ అండ్ ఇన్వెస్ట్ మెంట్స్ జాన్ మహుండి తదితరులు పాల్గొన్నారు.

## ఇంటి పన్నుల వసూళ్లలో రికార్డు సృష్టించిన జమ్మికుంట మునిసిపాలిటి



**జమ్మికుంట, మార్చి 14 (జనం సాక్షి):** రాష్ట్రంలో ఇప్పటి వరకు రెండు పర్యాయాలు ఇంటి పన్ను లు పూర్తి గా వసూలు చేయడం ఒక రికార్డు అని,అది జమ్మికుంట మునిసిపాలిటిలో చేయ డం గర్వకారణమని జమ్మికుంట మున్సిపల్ చైర్మెన్ మొలుగు ప్రశాంత్ కుమార్ అన్నారు. శనివారం జమ్మికుంట మునిసిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మునిసిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ ను, మున్సిపల్ సిబ్బందిని ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా చైర్మెన్ ప్రశాంత్ కుమార్ మాట్లాడుతూ గత ఆర్థిక సంవత్సరంలో పూర్తిగా ఇంటి పన్ను వసూ ళ్లు చేసి, ఈ ఆర్థిక సంవత్సరంలో మార్చ్ 31బబి పూర్తికాక ముందే ఈ నెల 13న పూర్తి చేసి ఒక చరిత్రను సృష్టించడం గర్వకారణమని అయన అన్నారు. ఈ కార్యక్రమంలోమేనేజర్ జి రాజిరెడ్డి, ఆర్.ఐ భాస్కర్,సూపర్ వైజర్లు వికాస్,రాజశేఖర్ రెడ్డి, శ్రీధర్, రాజ్ కుమార్, దీపిక, వాణి, శ్రీనివాస్, సానిటరీ ఇన్స్పెక్టర్ పి.మహేశ్, బి. సదానందం లతో పాటు వార్డ్ ఆఫీసర్లు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాభివృద్ధికి పూర్తి సహకారం

### సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు

**రామగిరి జనం సాక్షి :**గ్రామాభివృద్ధికి తన వంతుగా పూర్తి సహకారం అందిస్తామని రత్నాపూర్ సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు అన్నారు. రామగిరి మండలం రత్నాపూర్ గ్రామపంచాయతీ పాలకవర్గ సమావేశం శనివారం జరిగింది. ఈ సమావేశంలో పలు అభివృద్ధి పనులను తీర్మానించారు. ఈ సమావేశంలో ఉప సర్పంచ్ భాద్రపు.ప్రవల్లిక ప్రశాంత్, సెక్రటరీ గంగుల సంతోష్, వార్డ్ సభ్యులు పబ్బా స్రవంతి వెంకటేష్, కెక్కర్ల ఉష అశోక్, జక్కుల పద్మ చందన్, కలవేన రవి, బత్తిని ప్రశాంత్, అల్లి రమేష్, పున్నని మణి తేజ, జుట్టు యశోద సత్యనారాయణ, బత్తుల రాజమణి రమేష్ ,కారోబర్ కొండపర్తి శ్రీనివాస్ పాల్గొన్నారు.

## ప్రజా పాలన - ప్రగతి ప్రణాళికలో

### మొక్కల పెంపకం పై అవగాహన కార్యక్రమం



**మల్లాపూర్, మర్చి14(జనంసాక్షి )**మండలం లోని సాతరం గ్రామ పంచాయతీ పరిధి లో ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమం లో భాగం గా శనివారం ఈరోజు నర్సరీ లో మొక్కల పెంపకం పై అవగాహనా కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ సర్పంచ్ పోతావేణి నారాయణ గౌడ్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఆరు మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణ కు ప్రతి ఒక్కరు పాటుపడాలని, అడవుల సంరక్షణ, మొక్కల పెంపకం కు కృషి చేస్తానని అన్నారు.ఈ కార్యక్రమం లో ద్యావతి ముత్యం, కొప్పెర నడ్పి హనుమంతు, ఫీల్డ్ అసిస్టెంట్ కార్తీక్, కోడిపెల్లి సురేష్ పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత



**కరీంనగర్ టౌన్ మార్చి 14 ( జనం సాక్షి )**చొప్పదండి మండల కేంద్రానికి చెందిన గుండేటి విజయ్ (32) ఈనెల 3 హైదరాబాదులో రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. నిరుపేద కుటుంబానికి చెందిన విజయ్ కుటుంబ సభ్యులకు శనివారం కరీంనగర్ కు చెందిన కంగన్ టీం సభ్యులు రూ.25 వేలు అందజేశారు. ఈ సందర్భంగా విజయ్ కుటుంబ సభ్యులు మాట్లాడుతూ తమ కుటుంబాన్ని దాతలు ఆదుకోవాలని కోరారు.

## పదో తరగతి పరీక్షలు ప్రశాంతం



**గన్నేరువరం, మార్చి 14 (జనం సాక్షి):**పదో తరగతి పరీక్షలు శనివారం ప్రారంభమయ్యాయి పరీక్షలు సజావుగా జరిగేలా అధి కారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. గన్నేరువరం మండలం లోని రెండు ప్రభుత్వ పాఠశాలలు, రెండు ప్రైవేటు పాఠశాలల నుంచి 120 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు అయ్యారు. పదో తరగతి పబ్లిక్ పరీక్షలను ప్రశాంతంగా నిర్వహించేందుకు పోలీస్ శాఖ తరపున కట్టుదిట్టమైన భద్రత చర్యలు తీసుకున్నట్లు ఎస్ఐ నరేందర్ రెడ్డి తెలిపారు. పరీక్ష కేంద్రం వద్ద ఎస్సై నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో సెక్షన్ 163 బిఎన్ఎస్ఎస్ ( పాత సెక్షన్ 144 సిఆర్పీసీ) అమలులో ఉంటుందని వెల్లడించారు. పరీక్ష కేంద్రాల సమీపంలో ఇలాంటి సభలు, సమావేశాలు, ర్యాలీలు, ధర్నాలు, లేదా మైకులు డీజీలతో ఊరేగింపులు నిర్వహిం చారని స్పష్టం చేశారు. పరీక్షల సమయంలో ప్రశాంత వాతావరణము నెలకొల్పేందుకు కేంద్రం సమీపంలోని ఇంటర్నెట్ సెంటర్లు, జిరాక్స్ షాపులు, దుకాణాలను తప్పనిసరిగా మూసివేయాలని సంబంధిత యజమానులకు సూచనలు జారీ చేశామన్నారు. పరీక్షలు సజీవుగా నిర్వహించేందుకు పరీక్ష కేంద్రం వద్ద పోలీస్ అధికారులు, సిబ్బందితో ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేస్తున్నమని తెలిపారు.

## వేముల జన్మదిన వేడుకలు ఘనంగా



**కమ్మర్పల్లి మార్చి14(జనంసాక్షి)** మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ ఆఫీసులో శనివారం రోజున మాజీ మంత్రివర్యులు బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి జన్మదిన వేడుకలను పార్టీ మండల అధ్యక్షుడు రేగుంట దేవేందర్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాల్కొండ నియోజకవర్గం అభివృద్ధి ప్రదాత బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి వేముల ప్రశాంత్ రెడ్డి నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవించాలని భగవంతుని ప్రార్థిస్తున్నని తెలిపారు.ఈ కార్యక్రమంలో చౌటుపల్లి సర్పంచ్ మహబూబ్, కమ్మర్పల్లి ఉప సర్పంచ్ కొత్తపల్లి అశోక్, మాజీ సర్పంచ్ లు గడ్డం స్వామి,ఏనుగు రాజేశ్వర్,బద్దం చిన్నారెడ్డి,యూత్ మండల అధ్యక్షుడు కొత్తపెల్లి రఘు, టిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు కొడకంటి నరేందర్, మాజీ ఎంపిటిసి లు తేడ్డు రాజన్న, మైనారం సుధాకర్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు సుభాష్ గౌడ్,హనీఫ్,వసంత్, మహేష్,మురళి,రాజేశ్వర్,శీను తదితరులు పాల్గొన్నారు.

## గుంజపడుగులో వినియోగంలోకి వైకుంఠధామం

### సర్పంచ్ పాలకవర్గం ప్రత్యేక చొరవ

### హర్షం వ్యక్తం చేస్తున్న గ్రామ ప్రజలు



**మంథని, ( జనంసాక్షి ) :** పెద్దపల్లి జిల్లా మంథని మండలం గుంజపడుగు గ్రామంలో ఎన్నో ఏళ్ల తర్వాత వైకుంఠధామం వినియో గం లోకి రానున్నది. గత 10 సంవత్స రాలుగా నిరుపయోగంగా ఉన్న వైకుంఠ ధామాన్ని వినియోగంలోకి తీసుకువ చ్చేందుకు గ్రామ నూతన సర్పంచ్ దండెవెన సంధ్య బానేష్, ఉపసర్పంచ్ ఎల్క లక్ష్మి సదానందం, పాలకవర్గం ముందుకు వచ్చి ప్రత్యేక తీర్మానం చేశారు. వైకుంఠధామాన్ని ఉపయోగం లోకి తేవడంలో భాగంగా జెసిబి, ట్రాక్టర్ తో తుమ్మ చెట్లను తొలగించారు. అలాగే అక్కడ బోర్ వేయించి అన్ని సౌకర్యాలు కల్పించాలని నిర్ణయం తీసుకున్నారు. గ్రామంలో ఎవరైనా చనిపోతే అంత్యక్రియలు జరపడానికి గ్రామ ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారు. సర్పంచ్, పాలక వర్గ నిర్ణయంతో.. నిరుపయోగంగా మారిన వైకుంఠధామం త్వరలోనే వినియోగంలోకి రానుండడంతో గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

## ఇసుక లారీ పట్టివేత

**కథలాపూర్ మార్చి 14(జనం సాక్షి )**కథలాపూర్ మండలకేంద్రంలోని ఆర్మూర్ కి చెందిన అక్రమంగా తారలీస్తున్న ఇసుక లారీ ని పట్టుకొని సిద్దు అనే లారీ ఓనర్ పై కేసు నమోదు చేసి ధర్యాప్తు చేసినట్లు కథలాపూర్ ఎస్ ఐ. రవికిరణ్ తెలియజేశారు.

## సాలేహానగర్‌లోని ట్రయినిటీ ది స్కూల్ అఫ్ లెర్నింగ్ లో ఘనంగా తొలి వార్షికోత్సవ వేడుకలు

**త్రినిటీ విద్యాసంస్థల వ్యవస్థాపక అధ్యక్షులు దాసరి మనోహర్ రెడ్డి**



**కరీంనగర్, మార్చి 14 (జనంసాక్షి) :** సాలేహానగర్‌లోని ట్రయినిటీ ది స్కూల్ అఫ్ లెర్నింగ్ పాఠశాలలో తొలి వార్షికోత్సవ వేడుకలు అత్యంత ఘనంగా, ఉత్సాహభరితంగా నిర్వహించబడ్డాయి. విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, స్థానిక ప్రముఖులు పెద్ద సంఖ్యలో పాల్గొనడంతో ఈ కార్యక్రమం ఆనందోత్సాహాల మధ్య జరిగింది. విద్యార్థుల ప్రతిభను, పాఠశాల అభివృద్ధిని ప్రతిబింబించే విధంగా ఈ వేడుకలు నిర్వహించబడటం విశేషం.ఈ కార్యక్రమానికి త్రినిటీ విద్యాసంస్థల వ్యవస్థాపక అధ్యక్షులు దాసరి మనోహర్ రెడ్డి, చైర్మన్ దాసరి ప్రశాంత్ రెడ్డి, డైరెక్టర్ మమతా రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై విద్యార్థులను అభినందించి ప్రోత్సహించారు. ఈ సందర్భంగా వ్యవస్థాపక అధ్యక్షులు దాసరి మనోహర్ రెడ్డి మాట్లాడుతూ, ఈ విద్యాసంస్థను స్థాపించిన ప్రధాన ఉద్దేశ్యం గ్రామీణ, పట్టణ పరిసర ప్రాంతాల విద్యార్థులకు నాణ్యమైన, విలువలతో కూడిన విద్యను అందించడమేనని తెలిపారు. విద్య కేవలం పాఠ్యపుస్తకాలకే పరిమితం కాకుండా, విద్యార్థుల్లో క్రమశిక్షణ, నైతిక విలువలు, సామాజిక బాధ్యతను పెంపొందించేలా ఉండాలని ఆయన అన్నారు. తక్కువ కాలంలోనే పాఠశాల మంచి అభివృద్ధి సాధించడం ఆనందదాయకమని, దీనికి ఉపాధ్యాయులు, సిబ్బంది, తల్లిదండ్రుల సహకారం ప్రధాన కారణమని ఆయన ప్రశంసించారు. చైర్మన్ దాసరి ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ, విద్యార్థులు చదువులోనే కాకుండా క్రీడలు, కళలు, సాంస్కృతిక కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనాలని సూచించారు. ఈ విధమైన కార్యక్రమాలు విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం, సృజనాత్మకత, నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయని ఆయన పేర్కొన్నారు. విద్యార్థులు ప్రదర్శించిన ప్రతిభను అభినందిస్తూ, భవిష్యత్తులో పాఠశాల విద్యార్థుల ప్రతిభను వెలికితీయడానికి మరిన్ని అవకాశాలు కల్పిస్తుందని తెలిపారు. డైరెక్టర్ మమతా రెడ్డి మాట్లాడుతూ, ప్రతి విద్యార్థిలో దాగి ఉన్న ప్రతిభను గుర్తించి సరైన దిశలో మార్గనిర్దేశం చేయడం పాఠశాల బాధ్యత అని చెప్పారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమన్వయంతో విద్యార్థులను జ్ఞానం, సంస్కారం, బాధ్యత కలిగిన ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడమే పాఠశాల లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. దేశభక్తి గీతాలు, సంప్రదాయ, జానపద నృత్యాలు, సామాజిక సందేశాన్ని ఇచ్చే చిన్న నాటికలు, గాన ప్రదర్శనలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొనడంతో ఈ కార్యక్రమం విజయవంతంగా ముగిసింది. భవిష్యత్తులో విద్యా రంగంలో ఉత్తమ ప్రమాణాలు నెలకొల్పుతూ విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తామని పాఠశాల యాజమాన్యం వెల్లడించింది.



## సీఎంఆర్ఎఫ్ చెక్కు పంపిణీ

**కమ్మర్పల్లి మర్చి 14(జనంసాక్షి)**
మండలంలోని ఉప్లూర్ గ్రామానికి చెందిన మేడిపల్లి ప్రకాష్ గౌడ్ కు ముఖ్యమంత్రి సహాయనీది నుంచి మంజూరైనా 72,000 రూపాయల చెక్కును శనివారం రోజున గ్రామ సర్పంచ్ ఏనుగందుల శైలేందర్,కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు కొమ్ముల రవీందర్,డిసిసి ప్రధాన కార్యదర్శి తిప్పిరెడ్డి శ్రీనివాస్ లబ్ధిదారుడికి అందజేశారు.ఈ సందర్భంగా లబ్ధిదారులు మాట్లాడుతూ కష్టకాలంలో సీఎం సహాయనిధి నుండి చెక్కు మంజూరు విషయంలో ప్రత్యేక చొరవ తీసుకున్న బాల్కొండ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ముత్యాల కుమార్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు రేడ్డబోయిన నరేందర్,వార్డ్ నెంబర్స్ సాదుల్లా, అజయ్, పార్టీ నాయకులు బద్దం తిరుపతి రెడ్డి,బండి ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ కార్మికులకు సన్మానం



**కమ్మర్పల్లి మార్చ్ 14(జనంసాక్షి)**
మండలంలోని హాస కొత్త గ్రామపంచాయతీ కార్యాలయం లో శనివారం రోజున 99 రోజుల ప్రణాళికలో భాగంగా పారిశుధ్య కార్మికులకు పీపీఈ పంపిణీ చేసి వారిని శాలువాతో ఘనంగా సత్కరించిన గ్రామ సర్పంచ్ నరిమెల రేవతి గంగారెడ్డి ఈ సందర్భంగా సర్పంచ్ గంగారెడ్డి మాట్లాడుతూ గ్రామాన్ని ప్రతినిత్యము శుభ్రంగా ఉంచుతూ ప్రజలకు అంటూ వ్యాధులు రాకుండా సంరక్షణ చేస్తున్న పారిశుద్ధ కార్మికుల పాత్ర గొప్పదని కొనియాడారు.ఈ కార్యక్రమంలో ఏనుగు మహోహార్ పంచాయతీ కార్యదర్శి నవీన్ గౌడ్,వార్డ్ నెంబర్లు జంబరత్ అశోక్,రాధారపు గంగాధర్,కనక నర్సయ్య,కుండేటి శ్రీనివాస్, పసుల గంగు,కల్లెడ రాణి,కల్లెడ కాశవ్వలు తదితరులు పాల్గొన్నారు.



## ఆరెపల్లి ఫౌండేషన్,ఆధ్వర్యంలో డప్పులు వితరణ

**సుల్తానాబాద్,మార్చి 14(జనంసాక్షి) :**
సుల్తానాబాద్ పట్టణం 6 వ వార్డు సుభాష్ నగర్ లో స్వర్గీయ ఆరెపల్లి జితేందర్ స్మారకార్థం అరెపల్లి ఫౌండేషన్ ఆధ్వర్యంలో డప్పులు పంపిణి చేశారు.ఈ సందర్భంగా ఫౌండేషన్ అధ్యక్షులు, ఆరేపల్లి రాహుల్ మాట్లాడుతూ మా తండ్రి దివంగత ఆరెపల్లి జితేందర్ స్మారకార్థం ఏర్పాటు చేసిన ఆరేపల్లి ఫౌండేషన్ ఆధ్వర్యంలో రానున్న రోజులలో ఎన్నో సేవా కార్యక్రమాలను చేస్తామన్నారు. ముఖ్యంగా నిరుపేదలకు సేవ చేసేందుకు ఆరేపల్లి ఫౌండేషన్ ముందుంటుందని, విద్యా వైద్యం ఉపాధి తో పాటు యువత అన్ని రంగాల్లో ముందుండే విధంగా ఆరెపల్లి ఫౌండేషన్ కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో, ఆరేపల్లి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు ఆరేపల్లి రాహుల్, ఆరెపల్లి కిషోర్ కుమార్ తోపాటు,న్యాతరి స్వామి,న్యాతరి ప్రభాకర్, ఆరెపల్లి సుహాన్ రాజ్, ఆరెపల్లి రాకేష్, చిలుముల లక్ష్మణ్, చిలుముల ప్రదీప్,అరెపల్లి కొమురెల్లి, ఎలుకపల్లి రాజమల్లు, కలకోట లక్ష్మణ్, న్యాతరి కన్నీ, తదితరులు పాల్గొన్నారు.




## పారడైజ్ పవర్ కిడ్స్ గ్రాడ్యుయేషన్ వేడుకలు

**కరీంనగర్, మార్చి 14 (జనంసాక్షి) :**
శనివారం రోజున కరీంనగర్ కొత్తపల్లి లోని సెయింట్ జార్జ్ ఇంటర్నేషనల్ పాఠశాల వేదికగా పారడైజ్ పవర్ కిడ్స్ విద్యార్థుల గ్రాడ్యుయేషన్ డే వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా ముఖ్యఅతిథిగా విచ్చేసినటువంటి సెయింట్ జార్జ్ - ప్యారడైజ్ విద్యాసంస్థల చైర్మన్ డా.పి.ఫాతిమా రెడ్డి మొదటగా జ్యోతి ప్రజ్వలన చేసి సాంస్కృతిక కార్యక్రమాలు ప్రారంభించారు. తదుపరి కార్యక్రమాలను వీక్షించి విద్యార్థులకు ఉన్నత విలువలతో కూడినటువంటి చదువు అందిస్తున్నారని, అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నారని తెలుపుతూ తల్లిదండ్రులు పిల్లలని మొబైల్స్ కు దూరంగా ఉంచాలని కోరారు. తదుపరి యూ.కే.జీ. విద్యార్థులకు గ్రాడ్యుయేట్ సర్టిఫికెట్లు ప్రధానం చేయడం జరిగిందని ఇంచార్జ్ సంధ్య తెలిపారు.

## రేచపల్లి గ్రామ నర్సరీని పరిశీలించిన సర్పంచ్ బాస మహేష్

**జగిత్యాల జిల్లా క్రైమ్ 14 జనం సాక్షి**
జగిత్యాల జిల్లాలోని సారంగాపూర్ మండలం రేచపల్లి గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా సారంగాపూర్ మండలం రేచపల్లి గ్రామంలో గ్రామ సర్పంచ్ బాస మహేష్ వన నర్సరీని క్షేత్రస్థాయిలో సిబ్బందితో పరిశీలించారు నర్సరీలో పెంచుతున్న వివిధ రకాల మొక్కలను పరిశీలించి, వాటి సంరక్షణపై సూచనలు చేశారు. గ్రామంలో పచ్చదనం, పరిశుభ్రత పెంపొందించేందుకు నర్సరీలను సమర్థంగా నిర్వహించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి సంతోష్ రావు, కారోబార్ భోదనపు రంజిత్, డీటీ వినోద్, కైరి సాయి కుమార్ తదితరులు పాల్గొన్నారు.




## కిడ్నీ వ్యాధులపై అవగాహన కల్పించిన డా॥ పద్మ

**యైటింక్లయిన్ కాలనీ మార్చి 14 (జనంసాక్షి) :**
ప్రపంచ కిడ్నీ దినోత్సవం సందర్భంగా సింగరేణి సంస్థ ఆర్జీ-2 ఏరియా జీఎం బండి వెంకటయ్య ఆదేశాలతో మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ మహిపాల్ ఆధ్వర్యంలో స్థానిక సెక్టర్-3 డిస్పెన్సరీనందు హెల్త్ ఆఫీసర్ డాక్టర్ పద్మ కిడ్నీ వ్యాధులు, తీసుకోవాల్సిన జాగ్రత్తలు చికిత్స గురించి శనివారం అవగాహన కలిగించారు. కిడ్నీలు ఆరోగ్యంగా ఉండాలంటే తరచుగా నీరు ఎక్కువ తాగాలని, పండ్లు కూరగాయలు పీచు పదార్థాలు ఎక్కువగా తినాలని, ఉప్పు వాడకం తగ్గించాలని, మద్యపానం ధూమపానం మానుకోవాలన్నారు. తరచుగా కిడ్నీల పరీక్ష చేయించుకోవాలని, ఏదైనా సమస్య వచ్చిన వెంటనే వైద్యుని సంప్రదించి తగిన చికిత్సను తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఇన్స్పెక్టర్ రామకోటి, హెడ్ నర్స్ రమణమ్మ, ఆఫీస్ సిబ్బంది, కార్మిక కుటుంబాలు తదితరులు పాల్గొన్నారు.

